# 139 (New Syllabus)

**II**

**Total No. of Questions – 10**
**Total No. of Printed Pages - 4**

**Regd. No.** | | | | | | | | | | |

## Part - III
## TELUGU, Paper - I
### (Modern Language)

**Time : 3 Hours]** **[Max. Marks : 100**

**సూచన :** ప్రశ్న పత్రం ప్రకారం వరుస క్రమంలోనే సమాధానాలు రాయండి.

**I.** క్రింది పద్యాలలో ఒక దానికి సమగ్ర వ్యాఖ్య వ్రాయండి. **1 × 8 = 8**

(1) బహువన పాద పాబ్ధికుల పర్వత పూర్ణ సరస్సర స్వతీ
సహిత మహా మహీభర మజస్ర సహస్ర ఫణాళిఁదాల్చి దు
స్సహతర మూర్తికిన్ జలధి శాయికిఁ బాయక శ్శయమైన యు
య్యహిపతి దుష్కృతాంతకుఁడు నంతుఁడు మాకుఁ బ్రసన్నుఁడయ్యెడున్

(2) వాసో నిగ్రహ మొన్న; రాఁకలియు నీర్వట్టున్ గణింపర్; తలల్
మాసెంగాయన; రంగముల్ బడలినన్ బాటింప; రట్లుండ నీ
యసాయంబుగ నా నిశాత్యయముగా నా మ్నాయముల్ క్రోల్చుచో
నాసీన ప్రచలాయితంబయిన లేదాహో ! వితర్కింపగన్

**II.** క్రింది వాటిలో రెండింటికి సందర్భ సహిత వ్యాఖ్యలు వ్రాయండి. **2 × 4 = 8**

(1) నిండు మనంబు నవ్య నవనీత సమానము.

(2) ఏ నాఁట విందుయే యిట్టి పెండ్లిండ్లు !

(3) గద్గద స్వరంబున జీవింపు మనుచు నాశీర్వదించె.

(4) చండాలుఁడుండేటి సరి భూమి యొకటే !

III. ఈ క్రింది వాటిలో ఒక దానికి 25 పంక్తులలో సమాధానం వ్రాయండి. $1 \times 7 = 7$

(1) ధ్రువుడి నగర ప్రవేశాన్ని వర్ణించండి.

(2) కంచర్ల గోపన్న తన సంకీర్తన ద్వారా రాముని కేమని నివేదించాడు ?

(3) 'వేమన వేదం' లోని వాస్తు తత్వాన్ని వివరించండి.

IV. క్రింది వానిలో రెండింటికి 5 లేక 6 పంక్తులలో సంక్షిప్త సమాధానాలు వ్రాయండి. $2 \times 4 = 8$

(1) ఉదంకుడు పౌష్యునికి శాపం ఎందుకిచ్చాడు ?

(2) శివ భక్తుల వినోదాలను వర్ణింపుము.

(3) అగస్త్యుడు తన శిష్యుల గురించి ఏమని ఆలోచించాడు ?

(4) శతక లక్షణాలను తెల్పండి.

V. క్రింది వాటిలో ఒక దానికి 25 పంక్తులలో సమాధానాం వ్రాయండి.. $1 \times 7 = 7$

(1) శారద కల్పలతకు రాసిన లేఖలో ఉన్న ముఖ్యాంశాలను తెలియజేయండి.

(2) చిత్ర కళలు అంటే ఏమిటి ? వాటి స్వరూప స్వభావాలను వివరించండి.

(3) ఆది కవి పాఠ్య భాగం సారాంశాన్ని తెల్పండి.

VI. క్రింది వానిలో రెండింటికి 5 లేక 6 పంక్తులలో సంక్షిప్త సమాధానాలు వ్రాయండి. $2 \times 4 = 8$

(1) వర్ధమానుడు వ్యాపారం కోసం ఎలాంటి ఏర్పాట్లు చేసుకున్నాడు ?

(2) ఖండవల్లి లక్ష్మీ రంజనం గారి గురించి తెల్పండి.

(3) జానపద విజ్ఞానం అంటే ఏమిటి ?

(4) ఆరుద్ర రచనలను పేర్కొనుము.

VII. (అ) క్రింది ప్రశ్నలకు ఏకవాక్య సమాధానాలు వ్రాయండి. $5 \times 1 = 5$

(1) బలదేవుడు బసవన్నకు ఏమవుతాడు ?

(2) ధ్రువుని తల్లి పేరేమి ?

(3) నియుతుని ఇరువురు భార్యల పేర్లు తెల్పండి.

(4) త్యాగయ్య గురువు ఎవరు ?

(5) వేమన్నను వెలుగులోకి తెచ్చిందెవరు ?

(ఆ) క్రింది ప్రశ్నలకు ఏకవాక్య సమాధానాలు వ్రాయండి. **5 × 1 = 5**

(1) జాతి జీవితం దేని వంటిది ?

(2) లలిత కళల్లో సమాహార కళ యేది ?

(3) సాహిత్య శిల్ప సమీక్ష–గ్రంథ కర్త ఎవరు ?

(4) ఆంగ్లంలో పొడుపు కథలను ఏమంటారు ?

(5) జి.వి. సుబ్రహ్మణ్యం రచనల్లో కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు పొందిన గ్రంథమేది ?

**VIII.** (అ) క్రింది వాటిలో **మూడింటికి 20** పంక్తులలో సమాధానాలు వ్రాయండి. **3 × 6 = 18**

(1) కావ్య హేతువులను వివరింపుము.

(2) కావ్య ప్రయోజనాలను విశ్లేషింపుము.

(3) శతకం, యక్షగాన ప్రక్రియలను వివరింపుము.

(4) విభావాను భావాలను వివరింపుము.

(5) సాత్త్విక భావాలను వివరింపుము.

(6) రసం అంటే ఏమిటో తెలిపి, రస సంఖ్యను వివరింపుము.

(ఆ) క్రింది ప్రశ్నలకు ఏక వాక్య సమాధానాలు వ్రాయండి. **6 × 1 = 6**

(1) భోగినీ దండకం రచించిన దెవరు ?

(2) గద్య పద్యాలతో కూడిన కావ్యాన్ని ఏమంటారు ?

(3) భీమ ఖండంలో యక్షగాన ప్రశంస చేసిన కవి ఎవరు ?

(4) రస పదానికి ఋగ్వేదంలో గల అర్థాలేమిటి ?

(5) అద్భుత రసానికి స్థాయి భావం ఏది ?

(6) సంచారీ భావాలకు మరొక పేరేమి ?

**IX.** (అ) క్రింది వానిలో ఒక దానికి లక్ష్య లక్షణ సమన్వయం చేయండి. **1 × 5 = 5**

(1) మత్తేభము

(2) తేటగీతి

(3) కందము

(ఆ) క్రింది ప్రశ్నలకు ఏక వాక్య సమాధానాలు వ్రాయండి. $5 \times 1 = 5$

(1) గణాలు ఎన్ని విధాలు ?

(2) నల-నగ-సల-భ-ర-త అనే గణాలను ఏమంటారు ?

(3) పద్యపాదంలోని మొదటి అక్షరాన్ని ఏమంటారు ?

(4) పద్యపాదంలోని రెండవ అక్షరాన్ని ఏమంటారు ?

(5) ద్విపద ఏ వర్గానికి చెందినది ?

X. (అ) క్రింది వానిలో ఒక దానికి లక్ష్య లక్షణ సమన్వయిం చేయండి. $1 \times 5 = 5$

(1) ముక్త పదగ్రస్తాలంకారము

(2) దృష్టాంతాలంకారము

(3) అర్థాంతర న్యాసము

(ఆ) క్రింది ప్రశ్నలకు ఏకవాక్య సమాధానాలు వ్రాయండి. $5 \times 1 = 5$

(1) అర్థాలంకారాలు దేనిని ఆశ్రయించి ఉంటాయి ?

(2) ప్రకృతా ప్రకృతాలకు ధర్మైక్యం చెపితే అది ఏ అలంకారం ?

(3) రెండేసి వ్యంజనాల జంటలు వ్యవధానం లేకుండా ఆవృతమైతే అది ఏ అలంకారం ?

(4) ఒకే అర్థం గల పదాలు తాత్పర్య భేదం కలిగేటట్లు పునరావృతమైతే అది ఏ అలంకారం ?

(5) యమకము అర్థాలంకారమా ? శబ్దాలంకారమా ?

---